స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

వృద్ధుడికి భోజనం అందిస్తున్న స్కై ఫౌండేషన్ ప్రతినిధులు

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 28 : పద్మారావునగర్‌కు చెందిన స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 251వ అన్నదానం నిర్వహించారు. రోడ్ల పక్కన ఉంటున్న వృద్ధులు, నిరాశ్రయులు, దివ్యాంగులకు భోజనం సమకూర్చామని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. సభ్యులు హరీశ్‌కుమార్, శుభం, తదితరులు పాల్గొన్నారు.

యువజన సంఘం వార్షికోత్సవాలు

బన్సీలాల్‌పేట్‌లో అన్నదానం చేస్తున్న యువజన సంఘం సభ్యులు

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 28 : బన్సీలాల్‌పేట్ సీ-క్లాస్ ఏరియాలో అత్యంత పురాతన శ్రీ ఆంజనేయ స్వామి యువజన సంఘం 83వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 1941లో ఏర్పాటు చేసిన ఈ సంఘంలో ప్రతిఏటా హనుమాన్ జయంతి వేడుకలను ఐదురోజుల పాటు నిర్వహిస్తారు. కాషాయ జెండా పట్టుకుని హనుమంతుడి పల్లకీ ఊరేగింపు, భజనలు, హనుమాన్ సినిమా ప్రదర్శన, సత్యనారాయణ స్వామి వ్రతం చేసినట్లు సంఘం సభ్యుడు సి.పురుషోత్తం తెలిపారు. అన్నదానం చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు సంజీవ్, రఘు, జగదీశ్, దిలీప్‌కుమార్, నాగరాజు, సునీల్, శేఖర్, కార్తిక్, శివన్‌కుమార్, రాజశేఖర్, సంపత్, సాయిప్రసాద్, వినోద్, తేజ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పజ్జన్న పాదయాత్రకు బ్రహ్మరథం

- సీతాఫల్‌మండి డివిజన్‌లో సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్ ఎన్నికల ప్రచారం
- హారతులు పట్టిన జనం

బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు హారతులు పట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

సికింద్రాబాద్, ఏప్రిల్ 28: బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం రాత్రి పద్మారావుగౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ హేమ, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజు సాగర్, యువ నేత రామేశ్వర్‌గౌడ్, తదితరులతో కలిసి వందలాది మంది కార్యకర్తలు,నాయకులు వెంట రాగా పద్మారావు పాదయాత్ర నిర్వహించారు. ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. అడుగడుగునా పద్మారావుగౌడ్‌కు హారతులతో ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు.

ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ... పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేస్తున్న తనకు భారీ ఆధిక్యతను కల్పించి ఆశీర్వదించాలని, రెట్టించిన ఉత్సాహంతో తాను పని చేసే అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దిన తరహాలోనే పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని చిలకలగూడ, కింది బస్తీ, లైఫ్ స్ప్రింగ్ హాస్పిటల్, శ్రీనివాస్‌నగర్ కాలనీ, మహమ్మద్‌గూడ, షాబాజ్‌గూడ, రెడ్ క్రాస్ హాస్పిటల్, వారాసిగూడ, నామాలగుండు, తదితర ప్రాంతాల్లో పద్మారావుగౌడ్ ఎన్నికల ప్రచారం సాగింది.

కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో పద్మారావుగౌడ్

ముస్లింలను ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావుగౌడ్, తదితరులు

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అన్యాయం

- బీఆర్ఎస్‌తోనే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యం
- బొల్లారం బస్తీల్లో ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత విస్తృత ప్రచారం

బొల్లారం రిసాలబజార్‌లో ఓటు అభ్యర్థిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, తదితరులు

బొల్లారం, ఏప్రిల్ 28: తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్‌కే ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ఆ పార్టీ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ప్రజలను అభ్యర్థించారు. ఆదివారం బొల్లారం ఎనిమిదో వార్డు పరిధిలోని రిసాలబజార్, జెండాబస్తీ, పయనీర్ బజార్‌లో బోర్డు మాజీ సభ్యుడు లోక్‌నాథ్‌తో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నివేదితకు బస్తీ మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఆడ బిడ్డకు అండగా ఉంటామని నినదించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు న్యాయం జరుగడం లేదన్నారు. తెలంగాణ కోసం బరిగీసి కొట్లాడే బీఆర్ఎస్ పార్టీకే మద్దతు పలకాలని కోరారు. బీఆర్ఎస్‌తోనే కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. సాయన్న కుమార్తెగా ఆయనలా ప్రజాసేవ చేసి మంచి పేరు తెచ్చుకుంటానన్నారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆమె ప్రజలకు విన్నవించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ రవికుమార్, సీనియర్ నాయకులు మురళీ యాదవ్, చంద్రకుమార్, ఉదయ్, ఉమేశ్, మంగీలాల్, హేమంత్, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

బొల్లారం బస్తీలో బొట్టు పెట్టి నివేదితను ఆశీర్వదిస్తున్న మహిళ

పజ్జన్నను గెలిపించుకుంటాం..

అడ్డగుట్ట, ఏప్రిల్ 28 : ప్రజల మనిషి పజ్జన్న(పద్మారావు గౌడ్)ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత అన్నారు. బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా మెట్టుగూడ డివిజన్ విజయపురి కాలనీలో కార్పొరేటర్ పార్టీశ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత మాట్లాడుతూ... తమ ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. పజ్జన్నను గెలిపించుకోవడానికి ప్రజలు ఉత్సాహంతో ఉన్నారని పేర్కొన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌లో ఏం అభివృద్ధి చేశారో? చెప్పి ప్రజలను ఓట్లు అడగాలని ఆమె హితవుపలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీ దుకాణంలో ప్రచారం చేస్తున్న మెట్టుగూడ కార్పొరేటర్ సునీత

తైక్వాండో పోటీలు ప్రారంభం

ముషీరాబాద్, ఏప్రిల్ 28: ఇంటర్ స్కూల్ గ్రేటర్ హైదరాబాద్ తైక్వాండో ఓపెన్ ఛాంపియన్ షిప్ సబ్ జూనియర్, సీనియర్ క్రీడా పోటీలు ఆదివారం రాంనగర్ సెయింట్ సాయిస్ స్కూల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్ హాజరై విజేతలకు మెడల్స్ అందజేశారు.

భారత రాష్ట్ర సమితిలో చేరిక

కంటోన్మెంట్ ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు ఆదివారం బోయిన్‌పల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో గులాజీ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గోరు, సమద్, అజీజ్, గౌస్, ఇమ్రాన్, అర్జున్, చోటు, అన్వర్ తదితరులు పాల్గొన్నారు. – కంటోన్మెంట్

పలుచోట్ల ఉచిత వైద్య శిబిరాలు

వాకర్స్‌కు వైద్య పరీక్షలు చేయించుకుంటున్న సిబ్బంది

అమీర్‌పేట్, ఏప్రిల్ 28 : అమీర్‌పేట్ ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సనత్‌నగర్‌లోని కంజర్ల లక్ష్మీనారాయణ యాదవ్ స్మారక పార్కులో వాకర్స్ కోసం ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సమీర ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో దాదాపు 200 మందికి బీపీ, షుగర్, తదితర పరీక్షలు ఉచితంగా చేశారు. సుదీర్ఘ కాలం ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం, యోగా వంటివి ప్రతిరోజూ చేస్తూ శారీరక చురుకుదనాన్ని పెంచుకోవాలని డాక్టర్ సమీర సూచించారు.

బోయిన్‌పల్లిలో..

కంటోన్మెంట్ : బద్రి విశాల్ పన్నాలాల్, అగర్వాల్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఆదివారం బోయిన్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంటి, దంత, గుండె తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, నిర్వాహకులు ప్రదీప్ అగర్వాల్, సుధీర్ గుప్తా, సురేందర్ గోయల్, మోహిత్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉచితాలంటూ ఊదరగొడుతున్నారు..

చిక్కడపల్లి,ఏప్రిల్ 28 : జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర 18వ మహాసభలు ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా బిట్స్ పిలానీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ భిమేశ్వర్, సీసీఎంబీ రీసెర్చ్ స్కాలర్ ఆదిత్య ఉండ్రు హాజరై మాట్లాడారు. రాజకీయ పార్టీలు అమలుగాని హామీలను మ్యానిఫెస్టోలో చేర్చుతున్నాయని అన్నారు. ఉచితాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు. ఉచితాలంటూ ఊదరగొడుతూ ఓట్లు పొందుతున్నాయని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను తుంగలో తొక్కి, ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టే బడ్జెట్ కేటాయింపుల్లో శాస్త్ర సాంకేతిక రంగాలను విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వరరావు, నాయకులు ప్రొఫెసర్ ఏ రామచంద్రయ్య, ఆనంద్‌కుమార్, రాజా, మోహన్, జగన్మోహన్‌రావు, మమత, విజలక్ష్మి, రజిని, విద్యాసాగర్ పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

కంటోన్మెంట్ రెండో వార్డు పరిధిలోని సిల్వర్ కాంపౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేశ్ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నరేశ్, యాదగిరి, మల్లేశ్, బాలరాజు, సదానంద్, తేజ్‌పాల్, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు. –కంటోన్మెంట్

సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

- ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, ఏప్రిల్ 28: సికింద్రాబాద్ పార్లమెంటు స్థానంలో తమ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నగరంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించబోతున్నారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఆదివారం కవాడిగూడ డివిజన్‌లోని పలు బస్తీల్లో ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజాహితం కోసం పనిచేస్తూ నిత్యం ప్రజల మధ్య ఉండే పార్టీనే ఓటర్లు ఆదరిస్తారని, ఆవకాశవాద నాయకులు, అందుబాటులో ఉండని నేతలను చిత్తుగా ఓడించడం ఖాయమన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా కిషన్‌రెడ్డిని గెలిపిస్తే నగర ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారని, కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌కు చేసింది ఏమిలేదని అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, ఆ పార్టీ తీరును నాలుగు నెలల్లోనే ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా వ్యవహరించి, ప్రజల మధ్య ఉండే పద్మారావు గౌడ్‌ను ఎంపీగా గెలిపించాలని, తద్వారా నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహ తదితరులు పాల్గొన్నారు.

కవాడిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

పద్మారావుగౌడ్‌కు మద్దతు ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ముఠా నరేశ్, ముఠా జయసింహ తదితరులు

పద్మారావు గౌడ్ గెలుపు పక్కా..

చిక్కడపల్లి : సికింద్రాబాద్‌లో పద్మారావు గౌడ్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ఆదివారం గాంధీనగర్ డివిజన్ ఆర్‌బీఐ క్వాటర్స్ తదితర ప్రాంతాల్లో ముఠా జయసింహ ప్రచారం నిర్వహించారు. గాంధీనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు రాకేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఎన్నికల పరిశీలకుడు శివముదిరాజ్, నాయకులు ముఠా నరేశ్, శ్రీకాంత్, పున్న సత్యనారాయణ, సుధాకర్, ఎస్‌టీ ప్రేమ్, జీవై గిరి, రాంచందర్, భోనం బన్నీ, మోహన్, శేకర్, జహంగీర్, రవిశంకర్ గుప్తా, హన్మంతు, కిరణ్, దేవయ్య, అరుణ శ్రీ, వనజ, స్వరూప, సుధ, పాల్గొన్నారు.

నేడు నండూరి రామకృష్ణమాచార్య జయంతి

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 28 : నండూరి రామకృష్ణమాచార్య సాహిత్య పీఠం, నవ్య సాహితీ సమితి సంయుక్తాధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయ తెలుగు భాషా నిలయం ఆడిటోరియంలో మహాకవి డాక్టర్ నండూరి రామకృష్ణమాచార్య 104 జయంతి సభను 29న సోమవారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు నవ్య సాహితీ సమితి సమన్వయ కర్త వేమరాజు విజయకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గెలిపిస్తే కంటోన్మెంట్‌ను అభివృద్ధి చేస్తా..

- బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్

బొల్లారం, ఏప్రిల్ 28: మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడిగా తనను గెలిపిస్తే కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం తిరుమలగిరిలోని పలు కాలనీల్లో బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ..ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంతోనే దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న పార్లమెంట్, కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

కార్యక్రమంలో బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామక్రిష్ణ, మాజీ ఉపాధ్యక్షుడు భానుక నర్మద మలికార్జున్, డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్ ప్రభు, సీనియర్ నాయకులు బీఎన్ శ్రీనివాస్, నర్సింగరావు పాల్గొన్నారు.

న్యూబోయిగూడలో..

బన్సీలాల్‌పేట్ : లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ఆదివారం ఆ పార్టీ నాయకులు న్యూబోయిగూడలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో మిట్టపల్లి శ్రీనివాస్, వెంకటేశ్, ఎ.శ్రీనివాస్, కిషన్, సంజీవ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుగౌడ్‌నే గెలిపించండి : ఎమ్మెల్యే వెంకటేశ్

ఓయూ వద్ద వాకర్స్‌కు కరపత్రాలు అందజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, ఏప్రిల్ 28 : సికింద్రాబాద్ లోకస్‌సభ నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న టి.పద్మారావుగౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ వాకర్స్‌ను అభ్యర్థించారు. అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఆదివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీ వద్ద వాకర్స్‌ను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి పద్మారావుగౌడ్ అని అన్నారు. ఆయన గెలిస్తే సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

పద్మారావు గౌడ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నేతల ప్రచారం

ఖైరతాబాద్, ఏప్రిల్ 28 : సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి, సోమాజిగూడ డివిజన్‌లో హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ నాయకురాలు కె.ప్రసన్న రామ్మూర్తి నేతృత్వంలో ప్రచారం నిర్వహించడంతో పాటు ఓటర్లకు బీఆర్ఎస్ స్టిక్కర్లు, కరపత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం, గ్రేటర్ హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గజ్జెల ఆనంద్, కన్నా యాదవ్, శ్రీనివాస్, తేజా చౌదరి, పాశం వెంకటేశ్ పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ..

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జాలా సోమనాథశాస్త్రి , విజయలక్ష్మి, తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 28 : సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ జ్యోతిష్య శిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం జ్యోతిష్య సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ జ్యోతిష్య నిపుణురాలు పుష్పా రాజేశ్వరి రచించిన 'వైవాహిక జీవితం శాస్త్రీయ జాతక పొంతన ' అనువాద పుస్తకాన్ని ఆవిష్కరించారు. కేంద్రం అధ్యక్షురాలు డాక్టర్ బి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య నిపుణులు జాలా సోమనాథ శాస్త్రి,నాడి జ్యోతిష్య పత్రిక పాత్రికేయులు తాడి కేదార్నాథ్, బ్రహ్మశ్రీ విరివింటి ఫణి శశాంఖ శర్మ, ఎం. శ్యాంప్రసాద్, మహేశ్ చందర్ హాజరై ప్రసంగించారు.

గౌడ సమ్మేళనం..

గ్రేటర్ హైదరాబాద్ గౌడ సంఘం నాయకుడు సుభాష్‌పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం గౌడ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ ఉమాయాదవ్, కన్నె రమేశ్‌యాదవ్ హాజరయ్యారు. గౌడ సంఘం ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. – కాచిగూడ

అలరించిన భక్తి సంగీతం

మహాతి ఆర్ట్స్ ఆధ్వర్యంలో ధార్మిక సాహిత్య సంగీత మహా సభల సందర్భంగా ప్రముఖ సంగీత విధ్వాంసురాలు వింజమూరి లక్ష్మి బృందంచే యాదగిరిగుట్ట దేవాలయ ప్రాంగణంలో కర్ణాటక భక్తి సంగీత కచేరీలో భాగంగా పలు కీర్తనలు ఆలపించి అలరించినట్లు మహాతి ఆర్ట్స్ కార్యదర్శి వి. క్రిష్ణకుమార్ తెలిపారు.

– తెలుగు యూనివర్సిటీ